క్లుప్తంగా

నేడు ఉచిత నేత్రవైద్య శిబిరం

బంగారుపాళెం: స్థానిక ఎన్‌పీసీ నాయుడు పార్కులో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరచౌదరి తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, తిరుపతి అరవింద్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. మధ్యాహ్నం వరకు రోగులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని కంటి జబ్బు రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వరసిద్ధుని సేవలో బీసీ కమిషన్ చైర్మన్


బీసీ కమిషన్ చైర్మన్‌కు చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ ఈఓ వెంకటేశు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ చైర్మన్ శంకర్ నారాయణ శనివారం దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆయన కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనార్థం విచ్చేయగా ఆలయ ఈఓ వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

కాణిపాకం కిటకిట


వీఐపీ గేట్ వద్ద టికెట్లు పరిశీలిస్తున్న ఈఓ

కాణిపాకం(యాదమరి) కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తడంతో ఐదు గంటలు పట్టింది. ఉదయం నుంచి భక్తుల తాకిడి మొదలైంది. దీంతో కంపార్ట్‌మెంట్‌లు రూ.150, రూ.100, ఉచిత క్యూలన్నీ భక్తులతో నిండిపోయి ఆలయం వెలుపల కోనేరు వరకు బారులు తీరారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనార్థం విచ్చేశారని తెలుసుకున్న ఆలయ ఈఓ వెంకటేశు అక్కడికి చేరుకుని, దర్శన ఏర్పాట్లు చేశారు.వీఐపీ క్యూలో ప్రొటోకాల్‌కు సంబంధించిన వారిని మాత్రమే స్వామివారి దర్శనానికి అనుమతించాలని ఆయన అక్కడున్న సిబ్బందికి స్పష్టం చేశారు.

సీపీఎస్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

చిత్తూరు కలెక్టరేట్ : ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సీపీఎస్ ఉద్యోగులకు న్యాయం చేయాలని ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ అన్నారు. ఆ సంఘం నాయకులు శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని అమలు చేస్తే లక్షలాది మంది ఉద్యోగులకు మేలు కలుగుతుందన్నారు. జీపీఎస్, సీపీఎస్ విధానం వల్ల తమకు అన్యాయం జరుగుతోందని వాపోయారు. ఈ ధర్నాలో సీపీఎస్ నాయకులు సమీర్, శ్రీధర్‌కుమార్, రంజిత్‌కుమార్, ఆపస్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీ, ఫ్యాప్టో సంఘ నాయకులు మునాఫ్, జీవీ రమణ, రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

చిత్తూరు రూరల్: నగరంలోని ప్రైవేటు స్కూల్ ఆవరణలో శనివారం నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం ఆధ్వర్యంలో వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. రెండు రోజు క్రితం పర్యావరణ పరిరక్షణపై వకృత్వ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు కరణం విమల మాట్లాడుతూ పర్యావరణ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అరుణ, అంకమ్మరావు, జ్యోతిర్మయి, రితీష్, భార్గవి, ప్రసాద్ పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళాలో 231 మంది ఎంపిక

చిత్తూరు కలెక్టరేట్ : నగరంలోని విజ్ఞానసుధ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాను వైస్ చైర్మన్ శ్రీధర్ పర్యవేక్షించారు. డిగ్రీ పూర్తి చేసిన, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాబ్‌మేళాకు హాజరయ్యారు. ఇందులో 231 మంది ఉద్యోగాలు సాధించారని ఆ కళాశాల నిర్వాహకులు వెల్లడించారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

సారా పట్టివేత

చిత్తూరు రూరల్: గుడిపాల మండలం చిత్తపార ప్రాంతంలో శనివారం ఎస్‌ఈబీ అధికారులు నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సతీష్‌కుమార్ మామిడి తోటలో అమ్మకానికి ఉంచిన 30 లీటర్ల నాటుసారా పట్టుబడింది. దీంతో నాటుసారాను స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్ట్ చూపించి రిమాండ్‌కు తరలించారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, ఎస్‌ఐ బాబు, సిబ్బంది బాబు, శంకర్‌నాయక్, జయశంకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎమ్మెస్సార్ కూడలిలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు


బంగారుపాళ్యం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, నాయకులు


ఆరోగ్య ప్రదాతకు ఘన నివాళి

- వాడవాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు
- విరివిగా సేవా కార్యక్రమాలు


జెడ్పీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి

చిత్తూరు అర్బన్: ఆరోగ్య శ్రీ పథకంలో వేలాది పేద కుటుంబాలకు ఆరోగ్యాన్ని ప్రసాదించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి అర్పించారు. ఆయన జయంతి సందర్భంగా శనివారం ఉదయం కొంగారెడ్డిపల్లెలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు భవనం ఆవరణలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్‌తోపాటు పలువురు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు ఉన్నారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. మేయర్ అముద, వైఎస్సార్‌సీపీ నాయకులు భాగ్యలక్ష్మిరెడ్డి, జ్ఞానజగదీష్, కృష్ణారెడ్డి, లీనారెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, ధనంజయరెడ్డి, జయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

- చిత్తూరు నగరంలోని 1వ డివిజన్‌లోని పెనుమూరు క్రాస్, మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అముద, ఎల్‌బీఐ లోకేష్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, ఉద్యోగ సంఘ నాయకులు ఆదాము, ఉమా మహేశ్వరరెడ్డి, రుక్మాంగద, రవి తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- ఎంఎస్ఆర్ కూడలి వద్ద రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాసులు పాల్గొన్నారు. పేదలకు అన్నదానం చేయగా మాజీ మునిసిపల్ చైర్మన్ భాస్కర్, కార్పొరేటర్లు కుట్టి, మురళీకృష్ణ, నవీన్, సహదేవన్, శ్రీకాంత్, వైఎస్సార్‌సీపీ నేతలు అప్పు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.
- జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి పాల్గొని, వైఎస్సార్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ రమ్య, చిత్తూరు రూరల్ మండల జెడ్పీటీసీ బాబునాయుడు, చిత్తూరు డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు గడ్డం రమణ, శశికుమార్, గణేష్, పార్టీ లీగల్ సెల్ నాయకులు రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆదివారం నుంచి పీఎల్ఆర్-వీఎస్ఆర్ క్రికెట్ పోటీలకు సంబంధించి టీ-షర్టులను యువతకు పంపిణీ చేశారు. సంతపేటలో వైఎస్సార్‌కు నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు భూపేష్, స్థానికంగా అన్నదానం చేశారు.

చిత్తూరు రూరల్: చిత్తూరులోని ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాసులు కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ బాబు నాయుడు, ఎంపీటీసీ ప్రతిమారెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి, భాస్కర్, నేతలు త్యాగరాజులు, సంపత్ పాల్గొన్నారు. అనంతాపురం పంచాయతీలో జెడ్పీటీసీ బాబు నాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, స్వీట్లు పంచి పెట్టారు. లాజర్, భాస్కర్, పట్టాభి, బొజ్జలనాయుడు, భాస్కర్ నాయుడు, నిరంజన్, పీటర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


అరగొండలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న కేసీఎండీ ట్రస్టు చైర్మన్ యోగలత

గుడిపాల: మండల కేంద్రంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ రమ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి భారీకేక్ కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల నాయకులు రజినీకాంత్, రెడ్డప్ప, రవీంద్రారెడ్డి, కారిమేగస్, చిట్టిబాబు, శిలంబరసన్, సాయిక్రిష్ణ,సామువేలు, మనోహర్‌రెడ్డి, అన్బు, యోవాన్, క్రిష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి వరదరాజులురెడ్డి పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

బంగారుపాళ్యం/ఐరాల/యాదమరి/పూతలపట్టు/తవణంపల్లె: రైతు బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. బంగారుపాళ్యంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. దీనికి పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తులసి రామకృష్ణారెడ్డి, ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ సోమశేఖర్ నాయకులు పాల్గొన్నారు.

- ఐరాల మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో వైఎస్సార్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. అనంతరం మెయిన్ బజారులో పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ మోహన్, కాణిపాకం సర్పంచ్ శాంతిసాగర్ రెడ్డి, నాయకులు గణేష్ ప్రసాద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఐరాల : వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు

- యాదమరి మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీపీ సురేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కబీర్, రవీంద్రబాబు, హరి నారాయణ రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.
- పూతలపట్టు మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల పార్టీ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ వైఎస్సార్ సీపీ పరిశీలకులు తలుపులపల్లె బాబు రెడ్డి, జెడ్పీటీసీ దేవిక, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జయచంద్రా రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త జగదీశ్వర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. దివంగత వైస్ ఎంపీపీ సుబ్బారెడ్డి సతీమణి గౌహతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు రాజరత్నం రెడ్డి ఆధ్వర్యంలో పి.కొత్తకోటలో వైఎస్సార్ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.
- తవణంపల్లెలో మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అరగొండలో వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మత్యం,వెంగంపల్లె గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు స్థానికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు గాంధీబాబు, కిషోర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధుకుమార్ సందీప్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


పెనుమూరు క్రాస్ వద్ద నివాళులర్పిస్తున్న చిత్తూరు మేయర్ అముద, లోకేష్‌రెడ్డి తదితరులు


ఎంపీడీవో కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న మండల నాయకులు


అనంతాపురంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ బాబునాయుడు తదితరులు


గుడిపాల: నివాళులు అర్పిస్తున్న నాయకులు


యాదమరి : సీనియర్ నాయకునికి కేక్ తినిపిస్తున్న ఎంపీపీ సురేష్


పూతలపట్టు: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


తవణంపల్లె : వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

చంద్రప్రభపై శ్రీరాముడి విహారం



స్వామివారికి ఊంజల్ సేవ నిర్వహిస్తున్న అర్చకులు, చంద్ర ప్రభపై ఊరేగుతున్న స్వామి వారు

తవణంపల్లె: మండలంలోని టి.పుత్తూరు కోదండ రాముల దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి చంద్రప్రభ వాహనంపై విద్యుత్ కాంతుల నడుమ శ్రీరాముడు కొలువుదీరి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను మైమరపించారు. ఆలయంలో అర్చకులు ఉదయం ఉభయదారులచే స్వామికి తిరుమంజనం, పాలాభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించి దీపధూప నైవేద్యం సమర్పించారు. సాయంకాలం ఉభయదారులు స్వామికి పూజా సామగ్రి, సుగంధ పుష్పాలు, ప్రసాదాలను మేళతాళాలు నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు. అర్చకులు ఉత్సవమూర్తి శ్రీరామచంద్రమూర్తికి అభిషేకం, పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం విద్యుద్దీపాలంకరణ, సుగంధ పుష్పాలతో అలంకరించిన చంద్రప్రభ వాహనంపై శ్రీరాముడు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. భక్తులు ఇంటింటా స్వామికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు పుష్పపల్లకి సేవ

కోదండరామస్వామి స్వామికి ఆదివారం ఉదయం తిరుమంజనం, పాలాభిషేకం, సాయంకాలం ఊంజల్‌సేవ, రాత్రి పుష్పపల్లకి సేవను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సిద్ధేశ్వర రెడ్డి తెలిపారు. దేవస్థానం ఆవరణలో రాత్రి పాటకచ్చేరి, బాణాసంచా వేడుకలతో పుష్పపల్లకి సాగుతుందని వివరించారు.

పేదల కల సాకారమే జగనన్న ధ్యేయం


మహిళలకు ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాబు, నాయకులు

బంగారుపాళెం: నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలిపారు. మండలంలోని తగ్గువారిపల్లెలో శనివారం సర్పంచ్ వాణీప్రియ అధ్యక్షతన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, నవరత్నాల్లో భాగంగా పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు జగనన్న కాలనీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కోర్టు తగాదా కారణంగా తగ్గువారిపల్లె పంచాయతీకి సంబంధించి ఇళ్ల స్థలాల పంపిణీ వాయిదా పడిన విషయం తెలిసిందేనన్నారు. రెండేళ్లుగా నడుస్తున్న కోర్టు వ్యవహారాన్ని పరిష్కరించి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పంపిణీకి చర్యలు తీసుకున్నామన్నారు. తొలి విడతగా పంచాయతీ పరిధిలోని పేదలకు 86 మందికి పట్టాలను అందజేసినట్లు వివరించారు. లబ్ధిదారులు వెంటనే గృహాలను నిర్మించుకోవాలని సూచించారు.

ప్రయోగశాల భవనం ప్రారంభం

స్థానిక పశువైద్య శాల ఆవరణలో నిర్మించిన నియోజకవర్గ పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల భవనాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తులసీరామకృష్ణారెడ్డి, ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ సోమశేఖర్, తుగువారిపల్లె ఎంపీటీసీ సభ్యులు హేమచంద్ర, షబీనా, కో-ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్, వడ్డెర, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు మొగిలీశ్వర్, అమరనాథ్, జిల్లా బీసీ నాయకులు దొరస్వామి, కృష్ణమూర్తి, జిల్లా పార్టీ కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్ సేవా దళ్ జిల్లా అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రసన్నకుమార్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రఘు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజ తహసీల్దార్ బెన్నురాజ్, పశుసంవర్ధకశాఖ డీడీ అబ్దుల్ ఆరీఫ్, ఏడీ విజయమోహన్, పశువైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుకు అడుగడుగునా అండగా..



నాడు

తెలుగుదేశం పార్టీ హయాంలో ఎరువులు, విత్తనాలు కావాలన్నా రైతులు యుద్ధం చేయాల్సిందే. రోజులపాటు మండల కేంద్రాల వద్ద, ఎరువుల స్టాక్ పాయింట్ వద్ద బారులు తీరేవారు. ఒక్కోసారి లారీల్లో వచ్చే పరిమితమైన ఎరువుల కోసం రైతులు ఎగబడేవారు. దీంతో ఎన్నోసార్లు లాఠీదెబ్బలు తిన్నారు. అయినా ఎరువులు మాత్రం దొరికేవి కావు. వ్యవసాయం దండగ అనే పేరుతో చంద్రబాబు ప్రభుత్వం రైతులకు పూర్తిగా విస్మరించింది. పైగా క్రాప్ హాలిడే ప్రకటించి, క్రమంగా రైతులను వ్యవసాయానికి దూరం చేసింది. ఎక్కువ శాతం మందిని వలస కూలీలుగా మార్చేసింది.

నేడు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రైతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. ఎరువులు, విత్తనాలు ఏది కావాలన్నా రైతు ఊరు దాటకుండా అందిస్తోంది. సబ్సిడీపై విత్తనాలు, సాగు యంత్ర పరికరాలతోపాటు పెట్టుబడి సాయం అందిస్తోంది. వీటి కోసం పంచాయతీల్లోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. తద్వారా సాగు కోసం అన్నరకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చింది. పంటల సాగులో దున్నకం నుంచి అమ్మకం వరకూ అన్నదాతలకు అడుగడుగునా అండగా నిలుస్తోంది. వ్యవసాయాన్ని పండగలా మార్చింది. రైతుల ముఖాల్లో సంతోషం విరబూసింది.

- పూతలపట్టు మండలానికి 16 రైతు భరోసా కేంద్రాలు మంజూరు
- అన్నదాతలకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు, యంత్రాలు
- పండగలా మారిన వ్యవసాయం


పూతలపట్టు: ఆర్‌బీకేలో రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న అధికారులు

పూతలపట్టు: రైతులకు అన్ని రకాల సాయం అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతు ముంగిట్లోకి చేర్చుతోంది. పైసా ప్రీమియం చెల్లించకుండానే పంటలకు బీమా సదుపాయం కల్పించింది. ఉన్న ఊర్లోనే వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల సేవల సదుపాయాలు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇక్కడ భూసార పరీక్షల నుంచి, యంత్ర పరికరాలు వరకు, పంటలు తిరిగి కొనుగోలు చేసే ఏర్పాట్లు చేసింది. వ్యవసాయాన్ని అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ సేద్యాన్ని సులభతరం చేసింది.

గత ప్రభుత్వం హయాంలో వ్యవసాయం అంటేనే హడలిపోయేవారు. ఎరువులు, విత్తనాల కోసం పట్టణాలు, మండల కేంద్రాల్లో టౌన్, జిల్లా కేంద్రాలకు వెళ్లి రోజుల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. ప్రభుత్వం నుంచి సాయం కావాలంటే ప్రభుత్వ అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసేవారు. ఎరువుల కోసం రైతులు ఊర్లు వదిలి వెళ్లే పరిస్థితి. ఎరువులు, పురుగుల మందు కావాలంటే దూరాభారం వెళ్లాల్సి వచ్చేది. ఎరువుల దుకాణాల్లో వారు చెప్పిన ధరకే కొనుగోలు చేసుకొనేవారు. అన్నింటితో కలిపి రవాణా చార్జీలు మోత మోగేది. నకిలీ విత్తనాలు, మందుల బెడదతో రైతులు నష్టపోయేవారు.

ఈ పరిస్థితులన్నింటినీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మార్చేసింది. పంచాయతీల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా క్షేత్రస్థాయిలో రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందజేస్తున్నారు. రైతులు సాగుచేసిన పంటల వివరాలను ఈ-క్రాప్ బుకింగ్ చేసి ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడం, పొలంబడి ద్వారా రైతులకు శిక్షణ, ఇలా ఎన్నో సేవలు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది.


మండలంలో 26 పంచాయతీలు, 12,530 కుటుంబాలు ఉన్నాయి. సాగుభూమి 13,880 ఎకరాలు ఉండగా వరి, రాగి, వేరుశనగ పంటలు పండిస్తున్నారు. వీరందరి కోసం మండలానికి 16 రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో ఇప్పటివరకు 12 కేంద్రాలు పక్కా భవనాలు సిద్ధమయ్యాయి. మరో నాలుగు కేంద్రాల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ కేంద్రాల ద్వారా సబ్సిడీ కింద 40 రోటా వేటర్లు, 9 ట్రాక్టర్లు, మడకలు, కటర్‌లు అందజేశారు. నాలుగేళ్లలో మండలంలోని 5,100 మందికి పంట బీమా చేయగా రూ.4.1 కోట్లు నష్ట పరిహారం అందజేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా 270 మంది రైతులు లబ్ధి పొందారు. సబ్సిడీ విత్తనాల మొత్తం 5,700 క్వింటాళ్లను రైతులకు అందజేశారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు




రైతులకు వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం ద్వారా ఎరువులు, పురుగుమందులు, యంత్ర పరికరాలు గ్రామాల్లోనే పంపిణీ చేస్తున్నాం. గతంలో మాదిరిగా రైతులు కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరగకుండా, పంట సాగుకు అవసరమైన సదుపాయాలన్నీ వారి ఇంటి సమీపంలోనే ఉండేలా ఏర్పాటుచేశాం. – మధురవాణి, మండల వ్యవసాయాధికారి, పూతలపట్టు

పట్టణాలకు వెళ్లేవాళ్లం



గతంలో ఎరువులు, పురుగు మందులు కొనుగోలు కోసం చిత్తూరుకు వెళ్లేవాళ్లం. అక్కడ ఎక్కువ ధరకు కొనేవాళ్లం. ఇంటి తీసుకురావడానికి రవాణా ఖర్చులమోత. ఇప్పుడలా కాదు రైతు భరోసా కేంద్రంలో అన్నీ అందుబాటులో ఉన్నాయి. ఎప్పుడుపడితే అప్పుడు కావలసినవి కొనుక్కోవచ్చు. అన్ని రకాల సౌకార్యాలు కల్పించారు. – జయరామిరెడ్డి, పోలవరం, పూతలపట్టు

రుణపడి ఉంటాం



వ్యవసాయం కోసం అన్ని రకాల సదుపాయాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటాం. రైతు భరోసా నుంచి పొలం దున్నేందుకు ట్రాక్టర్లు, ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందిస్తున్నారు. నష్టపోతే పంటబీమా కింద పరిహారం ఇప్పిస్తునారు. – సాంబయ్యనాయుడు, గెడ్డంవారిపల్లి, పూతలపట్టు

ఇంటి వద్దకే వైద్య సేవలు

గుడిపాల: ఇంటి వద్దనే వైద్యసేవలు అందించేందుకు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ప్రభుత్వం తీసుకొచ్చిందని వైద్యాధికారి సందీప్ అన్నారు. రామభద్రాపురంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మంచాన పడ్డ రోగులకు ఇంటివద్దకే వెళ్లి వైద్యం చేయనున్నట్లు వివరించారు. అనంతరం బీపీ, షుగర్, గర్భవతులకు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు, మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది అనిత, అనురాధ, చంద్ర, శివగామి, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం

ఐరాల: మండలంలోని గ్రామాల్లో నిరుపేద ప్రజలకు ఇంటి వద్దనే వైద్యసేవలు అందించడమే ఫ్యామిలీ డాక్టర్ లక్ష్యమని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి పూర్ణలత అన్నారు. మండలంలోని గుండ్లపల్లెలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వైద్య శిబిరంలో 70 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎత్తు, బరువు చూసి పరీక్షలు చేసి బరువు తక్కువగా ఉన్న చిన్నారుల తల్లిదండ్రులను పిలిచి సరైన పోషకాహారం అందించేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు

తవణంపల్లె: పల్లెల్లోని పేదలందరికీ ఉచిత వైద్య సేవలందిస్తున్నట్లు స్థానిక వైద్యాధికారి దాత్రేయ చౌదరి తెలిపారు. మండలంలోని చారాలలో శనివారం వైద్యాధికారి వినయ్‌కుమార్, కారకాంపల్లెలో డాక్టర్ దాత్రేయచౌదరి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలని సూచించారు.